# GOVERNMENT DEGREE COLLEGE, KUPPAM.



Dr J Lakshmi Narayana, Principal

## NEWS LETTER, NOVEMBER-2023

| S.No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 01.11.2023 | **AP Formation Day** |
| 2 | 05.11.2023 | **Study Tour** |
| 3 | 07.11.2023 | **Birthday of Sir C V Raman** |
| 5 | 09.11.2023 | **Duvuri RamiReddy Jayanthi Celebrations** |
| 6 | 10.11.2023 | **National Accounts Day** |
| 7 | 10.11.2023 | **Academic Audit CCE** |
| 8 | 18.11.2023 | **Azadi ka Amrut mahostav** |
| 9 | 20.11.2023 | **Indian Constitution Day** |
| 10 | 26.11.2023 | **Job Mela** |
| 11 | 30.11.2023 | **Gurujada Apparao Jayanthi** |

# 01-11-2023

# AP Formation Day



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా
ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమం

కుప్పం నవంబర్ 1 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని బిఎ డిపార్ట్మెంట్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జింక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన ఉద్యమాల గురించి వివరించారు అలాగే తెలుగు భాష యొక్క గొప్ప తనం తెలుగు స్వతంత్ర పోరాట స్ఫూర్తిని గురించి చక్కగా వివరించారు వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు పరిస్థితులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంఘటనలు గురించి చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు వెంకటాచలం తెలుగు ప్రాంతం మరియు పాలకుల గురించి మరియు బ్రిటిష్ పాలన తెలుగు ప్రాంతం స్వసంత్రం గురించి తెలుగు రాష్ట్రమునకు దారి తీసిన అంశాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గణేష్, అపర్ణా దేవి, శ్రీనివాసులు, వినోద్ ,ఈశ్వర్ఆచారి, వెన్నెల ,హేమలత ,మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 05-11-2023 Study Tour



# 07-11-2023 Birthday of Sir C V Raman

## సర్ సివి రామన్ పుట్టినరోజు వేడుకలు




**గుడిపల్లి ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, నవంబర్ 07:** సర్ సివి. రామన్ పుట్టిన రోజు వేడుకలను కుప్పం నియోజకవర్గం  గుడుపల్లి మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భౌతికశాస్త్ర విభాగం వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయనలా మంచిస్థాయికి ఎదగాలని ఆదేశించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి మాట్లాడుతూ మన దేశంలో సర్ సివి రామన్ మొట్టమొదటి నోబల్ బహుమతి తీసుకున్నారని చెప్పుకొచ్చారు. అదే విధంగా భౌతిక శాస్త్రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామకృష్ణా రెడ్డి ,శ్రీనివాసులు, పురుషోత్తం, అమరేష్, యువరాణి తదితర అధ్యాపకులు పాల్గోన్నారు.

# 09-11-2023 Duvuri RamiReddy Jayanthi Celebrations

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా .....

## దువ్వూరి రామిరెడ్డి , కాళీపట్నం రామారావుల జయంతి



# 10-11-2023 National Accounts Day

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ...

## ఘనంగా అంతర్జాతీయ అకౌంట్స్ డే




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, నవంబర్ 10:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కామర్స్ విభాగం వారు ఘనంగా అంతర్జాతీయ అకౌంట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ అకౌంటెంట్స్ అయిన సాగర్ జగదీష్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ అకౌంట్స్ మానవ జీవితంలో ఒక భాగంగా మారిందని అన్నారు. క్రీస్తుకు పూర్వం నుండే అకౌంట్స్ అమలులో ఉందని తెలిపారు. ప్రతి ఇల్లాలు ఒక ఆడిటర్ అని, పొదుపు ఖాతాలను సృష్టించిన ఘనత వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నారాయణమూర్తి, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ చిరంజీవి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 10-11-2023 Savings Day Celebration

## పొదుపు ఖాతా సృష్టికర్తలు ఇల్లాలే




**గుడుపల్లి స్వర్ణ సాగరం నవంబర్ 10 :** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం వారు ఘనంగా అంతర్జాతీయ అకౌంట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అకౌంట్స్ క్రీస్తుకు పూర్వం నుండి మనుగడలో ఉందని అన్నారు. అంతేకాక అకౌంట్స్ మానవ జీవితంలో భాగంగా మారిందన్నారు. ప్రతి ఇంట ఇల్లాలు ఒక ఆడిటర్ అని, చిన్న మొత్తాల పొదుపు ఖాతాల సృష్టికర్తలు ఇల్లాలే అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నారాయణమూర్తి, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ చిరంజీవి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 10-11-2023 Girl Child Sports

## ఆటలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన అమ్మాయిలు



**గుడుపల్లి, స్వర్ణసాగరం, నవంబర్ 10 :** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాకారిణులు ఆటలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తిరుపతి నగరంలోని ఎస్వీ విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ నందు పాల్గొన్న కుప్పం డిగ్రీ కళాశాల అమ్మాయిలు కో కో, టెన్నికాయిట్ క్రీడలలో ప్రత్యేక ప్రతిభను కనబరిచినట్టు తెలిపారు. ముఖ్యంగా తమ కళాశాలలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న కళ్యాణి, బిఎస్సి విద్యార్థిని అనురాధ టెన్నికాయిట్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఆరు జట్లను ఓడించి రన్నర్లుగా రాణించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. చివరగా కళాశాల ప్రిన్సిపల్, బోధన బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు క్రీడాకారిణిలతో పాటు వారికి శిక్షణ అందించిన వ్యాయామదర్శకుడు శశి కుమార్ ను అభినందించారు.

# 10-11-2023 Academic Audit from CCE

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు అకాడమిక్ ఆడిట్ కార్యక్రమం



కుప్పం నవంబరు 18 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నందు కమిషనరేట్ అఫ్ కాలేజ్ యేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు శనివారం అకాడమిక్ ఆడిట్ ను కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అకాడమిక్ ఆడిట్ అడ్వైజర్ గా రుక్మిణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలమనేరు షఫీ ఉల్లా లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాం కుప్పం నందు వివిధ విభాగాలను తనిఖీ చేయడం జరిగింది ఇందులో 21-22 మరియు 22-23 సంవత్సరాల కార్యక్రమాలను రికార్డులను పరిశీలించి అధ్యాపకులకు తగిన సూచనలును , సలహాలను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ క్యూఏసి కోఆర్డినేటర్ మరియు అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణమూర్తి పాల్గొని వారికి పూర్తి సహాయ సహకారాలు అందించి ఆడిట్ నిర్వహణకు పూర్తిగా సహకరించారు అలాగే నేషనల్ సెమినార్స్ వర్క్ షాపులు వాటి ఆవశ్యకతను రికార్డుల నిర్వహణకు ఎం ఓ యూ ద్వారా విద్యా ప్రణాలను పెంచాలని తగు

## 14-20$^{Th}$ Azadi ka Amruth mahothsav



ప్రభుత్వ డిగ్రీ కుప్పం కళాశాలలో అజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమం



**కుప్పం నవంబరు 20 మనం న్యూస్**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు అజాది కా అమృత్ మహోత్సవం లో భాగంగా గ్రంధాలయ అధికారి శ్రీ బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి ప్రారంభమై నవంబర్ 20 వరకు కొనసాగాయి. వ్యాసరచన, క్విజ్,పెయింటింగ్, బుక్స్ ఎగ్జిబిషన్, నిర్వహించి ఆఖరి రోజున ముగింపు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించి గ్రంధాలయ ప్రాధాన్యతను,ఉపయోగాలను తెలియచేశారు. ఈ సమావేశానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీ నారాయణ మూర్తి గణేష్, రంగయ్య,రామకృష్ణారెడ్డి, తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 20-11-2023 Indian constitution Day



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు






కుప్పం నవంబరు 26 మనం న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాజనీతి, మరియు హిస్టరీ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గురించి, వాటి ప్రాధాన్యతను , ధృఢ రాజ్యాంగ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ నారాయణ మూర్తి అధ్యాపకులు శ్రీనివాసులు,రామకృష్ణారెడ్డి, ఈశ్వరా చారి,నాగరాజు, వినోద,యువరాణి,వెంకటాచలం

# 26-11-2023 Job Mela

## కుప్పం డిగ్రీ కళాశాల లో జాబ్ మేళా

కుప్పం నవంబరు 29 మనం న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు బుదవారం జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జింక లక్ష్మీనారాయణ తెలిపారు ఈ జాబ్ మేళా కళాశాల ప్లేస్ మెంట్ అఫీసర్ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు6 చెన్నే కి చెందిన కాల్ మ్యాన్ సర్వీసస్ వారు ఈ జాబ్ మేళా లో పాల్గొన్నారు ఈ ఇంటర్వ్యూలో సుమారు 60 మంది అభ్యర్థులు పాల్గొన్నారు అందులో 12 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు ఎంపికైన వారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పార్థసారధి , అధ్యాపకులు గణేష్ పెరుమాళ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# 30-11-2023 Gurujada Apparao Jayanthi

